క్లుప్తంగా

గోల్కొండ కోటలో కళాకారుల ప్రదర్శన



గోల్కొండ కోటలో తాండూరు కళాకారులు

తాండూరు: గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తాండూరు కళాకారులు అలరించారు. గురువారం తాండూరు పట్టణానికి చెందిన మాస్టర్ రమేష్‌కు ఆహ్వానం అందింది. దీంతో కళాకారుల బృందం కోటలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో గిరిజన వేషాధారణతో పాటు, భారతీయ వస్త్రాలంకరణలతో ఆకట్టుకున్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి



బహుమతి అందజేస్తున్న సంగయ్య స్వామి

బంట్వారం: కోట్‌పల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 2023–24 బ్యాచ్ 10వ తరగతిలో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులకు స్థానిక కాంగ్రెస్ నాయకుడు సంగయ్య స్వామి నగదు బహుమతి అందజేశారు. మొదటి బహుమతి రూ.10వేలు మౌనిక, రెండో బహుమతి 5వేలు అనూషకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్, మాజీ ఎంపీటీసీ సుజాత, నాయకులు సమ్మయ్య, ఎంఈఓ చంద్రప్ప పాల్గొన్నారు

విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

దుద్యాల్ : జిల్లాస్థాయిలో వ్యాసరచన, చిత్రలేఖనంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అస్మిక(8వ తరగతి), సంగీత(9వ తరగతి) లకు గురువారం జిల్లా కేంద్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకదేవి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో బహుమతి పొందడం చాలా ఆనందంగా ఉందన్నారు. పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబర్చినట్లు తెలిపారు. విద్యార్థులను డీఈఓ రేణుక దేవి ప్రత్యేకంగా అభినందించినట్లు ఉపాధ్యాయుడు రవీందర్ గౌడ్ తెలిపారు.

ఆట వస్తువుల అందజేత



యాలాల: పాఠశాలకు అందజేస్తున్న ఆటవస్తువులు

యాలాల: మండల పరిధిలోని కమాల్‌పూర్ ప్రాథమిక పాఠశాలకు తాండూరు పట్టణానికి చెందిన కృష్ణమూర్తి, నర్సింహులు పలు ఆట వస్తువులను అందజేశారు. స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆటవస్తువులను హెచ్‌ఎం శివకుమార్‌కు అందించారు. దీంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ముజాహిద్‌పూర్‌లో ఉపాధిహామీ ఆడిట్



కొనసాగుతున్న గ్రామసభ

కుల్కచర్ల: మండలంలోని ముజాహిద్‌పూర్‌లో ఉపాధిహామీ ఆడిట్ కొనసాగుతుంది. గురువారం ఆడిటర్ రామ్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో గ్రామసభను ఏర్పాటు చేసి గ్రామంలో జరిగిన ఉపాధిహామీ పనులను సభ దృష్టికి తీసుకువచ్చారు. 2023 మార్చి నుంచి నేటి వరకు జరిగిన పనులపై సమగ్రంగా గ్రామసభలో వివరించారు. కార్యక్రమంలో టీఏ తిరుమలయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ అనంతయ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



దౌల్తాబాద్: రెవెన్యూ ఆఫీస్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ట్రైనీ కలెక్టర్



యాలాల: అగ్గనూరు పాఠశాలలో..



దుద్యాల్: తహసీల్దార్ కార్యాలయంలో..



హస్నాబాద్ గాంధీ చౌక్‌లో..



బషీరాబాద్: రెవెన్యూ కార్యాలయంలో..



కొడంగల్ : నారాయణపేటలో..

తిరంగ్.. తరంగ్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లాలోని ఆయా గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు జెండాలు ఎగరవేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకున్నారు.



తాండూరు: బెలూన్లు ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, చైర్‌పర్సన్, తదితరులు



దోమ : తహసీల్దార్ కార్యాలయంలో..



మర్పల్లి: తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో..



అనంతగిరి: ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



మోమిన్‌పేట: మండల పరిషత్ కార్యాలయంలో..



తాండూరు: జెండా వందనం వేస్తున్న రోహిత్‌రెడ్డి



కుల్కచర్ల పోలీస్‌స్టేషన్‌లో..



తాండూరు: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



కొడంగల్ : జాతీయ జెండాతో మానవహారం



పరిగి: క్యాంపు కార్యాలయంలో..



పరిగి: కోర్టు ఆవరణలో..



బంట్వారం: సహకార సంఘం కార్యాలయంలో..



దారూరు: మండల రెవెన్యూ కార్యాలయంలో..



పెద్దేముల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



బొంరాస్‌పేటలో...



తాండూరు: జూనియర్ కళాశాల మైదానంలో..

కాంగ్రెస్ నాయకుడి ఇల్లు ముట్టడి



కాంగ్రెస్ నేత ఇంటి ఎదుట ధర్నా చేస్తున్న బాధితులు

దుద్యాల్: మండలంలోని లగచెర్ల, హకీంపేట, పోలేపల్లి, రోటి బండాతండా, పులిచెర్ల తండాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు భూములు సేకరణకు ప్రభుత్వం సిద్ధ కావడంతో భూములు కోల్పోతున్న వారు కొన్ని రోజులుగా ధర్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే గురువారం దుద్యాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లగచెర్ల శేఖర్ ఇంటిని భూ బాధితులు ముట్టడించి, ఇంటి ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా ప్రాంతంలో ఫార్మా కంపెనీ ఏర్పాటును ఆపాలన్నారు. దీంతో శేఖర్ మాట్లాడుతూ.. సీఎంతో మాట్లాడి ఫార్మా కంపెనీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అవసరమైతే భూ బాధితులను సీఎం దగ్గరకు తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ ధర్నాలో ఆయా తండాలకు చెందిన 100 మంది భూ బాధితులు పాల్గొన్నారు.

నిర్మించారు.. వదిలేశారు



ప్రారంభం కాని నూతన కిచెన్‌షెడ్



శిథిలావస్థకు చేరిన పాత కిచెన్‌షెడ్

దుద్యాల్: కొన్ని పాఠశాలలో కిచెన్‌షెడ్‌లు లేకపోవడంతో ఆరుబయటే వంటలు వండుతున్నారు. కాని, దుద్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 3 లక్షల 50 వేలతో నిర్మించినా.. నూతన కిచెన్‌షెడ్ ప్రారంభానికి నోచుకోవడం లేదు. శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉన్న పాతషెడ్‌లోనే వంటలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. పాత భవనంలో వంటలు చేయడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని.. కొత్త కిచెన్‌షెడ్ ప్రారంభించాలని మధ్యాహ్న భోజన కార్మికులు కోరుతున్నారు. అధికారులు స్పందించి ప్రారంభిస్తే సరుకులు భద్రంగా దాచుకునే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి ఉదారత



మాధవరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బషీరాబాద్: మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ఉదారతను చాటుకున్నారు. గురువారం స్వాతంత్ర, దినోత్సవం వేడులకు మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో జీవశాస్త్రం బోధించేందుకు ఉపాధ్యాయుడు లేనందున ఆ స్థానంలో గ్రామానికి చెందిన గాయిత్రి అనే వాలంటీర్‌ను నియమించాడు. తనకు ప్రభుత్వం నుంచి వచ్చే గౌరవ వేతనం విద్యా వాలంటీర్‌కు చెల్లిస్తానని నెల కిందటా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాడు. అలాగే, గ్రామంలోని మూడు పాఠశాలల పరిధిలో చదువుకుంటున్న 250 మంది విద్యార్థులకు టై, బెల్టులు వారంలోగా అందజేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు బషీరాబాద్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్, పీఆర్టీయూ గౌరవ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రామ్‌రెడ్డి, శంకరయ్య, ఉపాధ్యాయుడు శ్రీధర్, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధిలో వారి పాత్ర కీలకం

తాండూరు డిపో మేనేజర్ సురేష్‌కుమార్



డ్రైవర్‌కు ప్రశంసా పత్రం అందిస్తున్న సురేష్‌కుమార్

తాండూరు: కండక్టర్లు, డ్రైవర్లతోనే ఆర్టీసీ అభివృద్ధి చెందుతుందని తాండూరు ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్‌కుమార్ అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ప్రతి రోజు ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులు పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, వెల్ఫేర్ బోర్డు సభ్యులు తదితరులున్నారు.

ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తాం

చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

పెద్దేముల్: పట్టా పాసుబుక్ ఉన్న ప్రతి రైతుకు పంట రుణం అందచేస్తామని పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంలో రుణమాఫీ పొందిన రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 516 మంది రైతుల్లో రూ.1.5 లక్షల వరకు 319 మంది రైతులకు రెండు కోట్ల 54లక్షల 55వేల రూపాయాలు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. అకౌంట్ క్లోజ్ చేసుకున్న రైతులకు చెక్కులు పంపిణీ చేస్తామని తెలిపారు. బ్యాంకు ద్వారా పంటరుణంతో పాటు రైతులకు యూరియా, డీఏపీ ఎరువులను కూడా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు కోహిర్ రవిశంకర్, వెంకటయ్యతో పాటు సీఈఓ మురళీగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిలో కార్యదర్శులు కీలకం

డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి



కార్యదర్శి భాస్కర్‌ను సన్మానిస్తున్న నేతలు

కుల్కచర్ల: గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా భాస్కర్ డిప్యుటేషన్‌పై వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారులు గ్రామాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. కుల్కచర్ల గ్రామం మండల కేంద్రం..కావునా మరింత శ్రద్ధతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనందం, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, నాయకులు క్రిష్టారెడ్డి, బృంగి శ్రీశైలం, మోత్కూరు వెంకటేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఎస్‌ఈ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్

అనంతగిరి: వికారాబాద్ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయతీ రాజ్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్(ఎస్‌ఈ) కార్యాలయాన్ని గురువారం స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాంమోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఎస్పీ నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి , పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఉన్నారు. అలాగే, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాంలు, ఇతర సరుకులు స్పీకర్ అందజేశారు.

జైరాం తండాలోనే ఉంటాం..

- దారుణివాగు తండాలో విలీనం వద్దు
- ఒంటిమామిడి తండావాసులు

పెద్దేముల్: మండలంలోని తండాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. ఇప్పటికే మండలంలోని జైరాంతండాల్లో వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నాం.. మళ్లీ కొత్త గ్రామ పంచాయతీ దారుణివాగు తండాల్లో విలీనం చేస్తామనడం సరికాదని ఒంటిమామిడి తండా గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం మాజీ సర్పంచ్ శేవిలిబాయి ఒంటిమామిడి తండాలో సమావేశం నిర్వహించారు. గత పదేళ్ల నుంచి జైరాంతండాల్లో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇదే విషయం అప్పటి విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, అప్పటి కలెక్టర్‌కు కూడా విన్నవించామని తెలిపారు. గతంలో జైరాంతండా పంచాయతీకి దారుణివాగుతండా, ఒంటి మామిడి తండాలు అనుబంధ గ్రామాలుగా ఉండేవి, కొత్తగా ఏర్పాటు చేసిన దారుణివాగు తండా పంచాయతీల్లో ఒంటి మామిడితండా విలీనం కావడానికి తండా వాసులు ఇష్టపడటం లేదన్నారు. తాండూరు, వికారాబాద్ ప్రాంతాలకు ప్రయాణం చేయాలన్న కనీసం బస్సు సౌకర్యం కూడా లేదని, నాలుగు కిలో మీటర్ల నడిచి వెళ్లాల్సి వస్తుందని వాపోతున్నారు. తండా వాసుల అభిప్రాయం మేరకు జైరాంతండా పంచాయతీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌లు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



సమావేశంలో పాల్గొన్న తండావాసులు